
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , ఆదివారం 08-03-2026 సంపుటి :02 సంచిక : 154 పేజీలు :04 వెల : 3.00





# ఇరాన్ ఇంకెంతమాత్రం మధ్యప్రాచ్యాన్ని శాసించలేదు

**భారీ దాడులు తప్పవని ట్రంప్ హెచ్చరిక**

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో ఓడిపోయిన దేశంగా ఇరాన్ మారిందని, ఆ దేశం ఇంకెతమాత్రం మధ్యప్రాచ్య ప్రాంతంపై ఆధిపత్యం చలాయించే శక్తి కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.ఇరాన్ ఇంకెంతమాత్రం మధ్యప్రాచ్యాన్ని శాసించలేదు.. భారీ దాడులు తప్పవని ట్రంప్ హెచ్చరిక అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో ఓడిపోయిన దేశంగా ఇరాన్ మారిందని, ఆ దేశం ఇంకెంతమాత్రం మధ్యప్రాచ్య ప్రాంతంపై ఆధిపత్యం చలాయించే శక్తి కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ తన పొరుగుదేశాలకు క్షమాపణలు చెప్పి దాడులు ఆపేస్తామని హామీ ఇవ్వడంపై ట్రంప్ తన 'ట్రూత్ సోషల్'లో తాజా వ్యాఖ్యలు చేశారు.

## సీఎం రేవంత్ ఎదుట లొంగిపోయిన

# 130 మంది మావోయిస్టులు



హైదరాబాద్, మార్చి 7: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శనివారం దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు

## రాష్ట్రపతి ఈవెంట్‌కు

# మమత డుమ్మా



కోల్‌కతా: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం నాడు నార్త్ బెంగాల్‌లో అంతర్జాతీయ సంతాలి సదస్సును ప్రారంభించారు. అయితే తన పర్యటనలో పలు ప్రోటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసుకోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. భద్రతా కారణాల పేరుతో బిధాన్‌నగర్‌లో జరగాల్సిన సదస్సు వేదకను బాగ్‌డోగ్రా ఎయిర్‌పోర్ట్ సమీపంలోని గోసాయిపూర్‌కు మార్చడం, వేదక చిన్నది కావడంతో గిరిజన కమ్యూనిటీకి చెందిన వారు పెద్దసంఖ్యలో రాలేకపోవడం వంటివి చోటుచేసుకున్నాయి. విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు రాకుండా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, ఆమె మంత్రులు దూరంగా ఉండిపోయారు. రాష్ట్రపతికి సిలిగురి మేయర్ దేవ్ స్వాగతం పలికారు.

**నేనూ బెంగాల్ కూతుర్నే..**

సభావేదిక మార్పుపై ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. ఇక్కడకు రావడం చాలా ఈజీగానే వచ్చానని, అయితే జనసమ్మర్ధం ఎక్కువగా ఉంటుందనే కారణంగా వేదికను మార్చినట్టు అధికార యంత్రాంగం చెప్పిందని తెలిపారు. 'రాష్ట్రపతి వచ్చి జనసమర్ధం లేని చోట ఈవెంట్‌లో పాల్గొని వెళ్లిపోతారని వారు అనుకుని ఉంటారు. వాళ్ల ఆలోచన ఏమిటో నాకు తెలియదు. ఈ పరిణామం చాలా బాధాకరంగా ఉంది' అని అన్నారు.



## మహారాష్ట్రలో మతమార్పిడి

# నిరోధక చట్టం

ముంబై, మార్చి 7: మహారాష్ట్రలో మతమార్పిడి నిరోధక చట్టం ముసాయిదాకుగురువారం ఆ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదిత చట్టం ప్రకారం, ఇకపై ఎవరైనా ఒక మతం నుంచి మరో మతంలోకి మారాలనుకుంటే కనీసం 60రోజుల ముందే సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి. అలాగే, మత మార్పిడి జరిగిన 25రోజుల్లోపు దానిని అధికారికంగా నమోదు చేయాలని, లేనిపక్షంలో ఆ మార్పిడి చెల్లదని అధికారులు స్పష్టం చేశారు. బలవంతపు మత మార్పిడులు, మోసపూరిత వాగ్దానాలు లేదా ఆశచూపి చేసే మార్పిడుల నుంచి పౌరులకు రక్షణ కల్పించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం తెలిపింది. ఒక వ్యక్తి అక్రమంగా మతం మారుతున్నట్లు సదరు వ్యక్తి బంధువులు ఫిర్యాదు చేస్తే, పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపడతారు. 'ధర్మ స్వాతంత్ర్య తొధినియం 2026' పేరుతో ఈ బిల్లును రూపొందించారు. త్వరలోనే చట్టం చేయనున్నారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక



# మహిళలకు నెలనెలా ఆర్థికసాయం



**టీవీకే అధినేత విజయ్ హామీ**

ఇంటర్నెట్ డెస్క్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ తాజాగా రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు ప్రకటించారు. 60 ఏళ్ల లోపు మహిళలకు నెల నెలా ఆర్థికసాయం, ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని అందిస్తామని అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తూత్తుకుడి జిల్లాలో తాజాగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో విజయ్ మహిళల సంక్షేమం కోసం పథకాలను ప్రకటించారు. తాము అధికారంలోకి వచ్చాక మహిళల భద్రతే లక్ష్యంగా పాలన సాగుతుందని అన్నారు. ఈ దిశగా ప్రత్యేక ప్రభుత్వ శాఖను ఏర్పాటు చేస్తామని తెలిపారుమహిళల భద్రతే టీవీకే ప్రధాన హామీ అని వ్యాఖ్యానించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు మినహా 60 ఏళ్ల లోపు వారికి నెల నెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు.ఇక ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఆరు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చేలా అన్నపూర్ణ సూపర్ 6 పథకాన్ని కూడా ప్రకటించారు. ఇక వధువులకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీర అందిస్తామని చెప్పారు.వెట్రి పయనం పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూడా అందిస్తామని తెలిపారు. రేషన్ షాపులు, స్కూళ్లు, కాలేజీల్లో ఉచిత శానిటరీ ప్యాడ్స్‌ను కూడా అందుబాటులో ఉంచుతామని అన్నారు.

విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక
తెలంగాణ జీవగడ్డ పేపర్, చానల్‌లో పనిచేయుటకు జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు, మండల రిపోర్టర్స్ కావలెను. ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి 7993613224

# నేటితో ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ



తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు క్లైమాక్స్ కి చేరుకుంది. బీఆర్ఎస్(దీ=వా) పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. వివరాల్లోకి వెళితే..హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు క్లైమాక్స్ కి చేరుకుంది. బీఆర్ఎస్(దీ=వా) పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు నేటితో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

# హైదరాబాద్‌లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ గుట్టురట్టు



**టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు**

హైదరాబాద్, మార్చి 07: నగర ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతూ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న ఒక భారీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్ లోని లాలాపేట పరిధిలో నిర్వహిస్తున్న ఒక గోడౌన్ పై టాస్క్ ఫోర్స్ సికింద్రాబాద్ జోన్, లాలాగూడ పోలీసులు సంయుక్తంగా మెరుపుదాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందానికి అందిన ముందస్తు సమాచారంతో లాలాగూడ(ఝశ్రీఝస్త్రబఝ) పోలీసులతో కలిసి లాలాపేటలోని 'జానీ అల్లం వెల్లుల్లి పేస్ట్' గోడౌన్ పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అత్యంత అపరిశుభ్రమైన వాతావారణంలో ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం




హైదరాబాద్, మార్చి 7: 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'.శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'.రాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు.






# ఆరేళ్లుగా జట్టులో ఎన్నో ఒడిదొడుకులను అనుభవించా

## కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా న్యూజిలాండ్-భారత్ తుది పోరులో తలపడనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడాడు. ఫైనల్‌లో ఎలాంటి వ్యూహాలతో బరిలోకి దిగుతున్నారనే ప్రశ్నలకు సూర్య సమాధానాలిచ్చారు.'ఫైనల్‌లోనూ నాణ్యమైన బ్యాటింగ్ ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తాం. ఒకవేళ 250 పరుగులు చేస్తే సూపర్‌గా ఉంటుంది. అయితే దాని కోసం ఎలాంటి ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించలేదు. పిచ్‌ను బట్టి అప్పటికప్పుడు ఆటలో మార్పులు చేసుకుంటాం. నాతో పాటు ప్లేయర్లు, స్టాఫ్, అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆరేళ్లుగా టీమిండియాలో నా ప్రయాణం సాగుతోంది. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులను అనుభవించా. ఇలాంటి మెగా టోర్నీలో జట్టుకు నాయకత్వం వహించడం ఆనందంగా ఉంది' అని సూర్య తెలిపాడు.

**రోహిత్ వ్యూహాలనే ఫాలో అవుతా..**

'మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అడుగు జాడల్లోనే జట్టు కొనసాగుతోంది. కేవలం దారులు మాత్రమే వేరు. అతడి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నా. రోహిత్ వ్యూహాలనే ఎక్కువగా ఫాలో అవుతా. మరికొన్ని కొత్తవాటినీ అమలు చేసేందుకు ప్రయత్నించా. ఫైనల్‌లోనూ అదే వర్కౌట్ అవుతుందని ఆశిస్తున్నా. కుర్రాళ్లకు స్వేచ్ఛ ఇస్తే అత్యుత్తమ ప్రదర్శన రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే క్లిష్ట పరిస్థితుల్లో మనం ఎంత నిశ్శబ్దంగా ఉంటే ఒత్తిడిని జయించడం అంత సులువు అవుతుంది. ఒత్తిడి లేకపోతే మజా ఏముంటుంది? జట్టులోని సభ్యులంతా పరస్పరం మాట్లాడుకుంటూ ఉంటాం. ఓ కుటుంబంలో కలిసిపోయాం. ఇక సంజు విషయానికొస్తే.. అదంతా అతడు పడిన శ్రమకు దక్కిన ఫలితం' అని సూర్య వెల్లడించాడు.



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక


# సినీ ఫ్యాన్స్ హర్షించేలా సాగిన అవార్డుల ఎంపిక



## చిన్న చిత్రాలకు అవార్డుల పంట

'తెలుగు సినిమా'స్టేట్ అవార్డు మొహం చూసి దాదాపు పదేళ్లు కావొస్తుంది. గతంలో నంది అవార్డుల వేడుకను నిర్వహించేవారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఆ వేడక కొనసాగలేదు. ఇప్పుడు మళ్లీ ఆంధ్రాలో నంది అవార్డులను పునరుద్దరించే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. అయితే తెలంగాణ ప్రభుత్వం గతేడాది గద్దర్ అవార్డులను ప్రారంభించి ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారం ప్రదానం చేసింది. వీశీజఱవం

సినీ ఫ్యాన్స్ హర్షించేలా సాగిన అవార్డుల ఎంపిక

'తెలుగు సినిమా'స్టేట్ అవార్డు మొహం చూసి దాదాపు పదేళ్లు కావొస్తుంది. గతంలో నంది అవార్డుల వేడుకను నిర్వహించేవారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఆ వేడక కొనసాగలేదు. ఇప్పుడు మళ్లీ ఆంధ్రాలో నంది అవార్డులను పునరుద్దరించే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. అయితే తెలంగాణ ప్రభుత్వం గతేడాది గద్దర్ అవార్డులను ప్రారంభించి ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారం ప్రదానం చేసింది. పెండింగ్‌లో ఉన్న అవార్డులను ఒక్కసారిగా క్లియర్ చేసింది. గత సంవత్సరం చక్కగా అవార్డు ఫంక్షన్ సాగడంతో ఈ ఏడాది మరింత జోరు పెంచింది తెలంగాణ ప్రభుత్వం. గడిచిన సంవత్సం చిన్న చిత్రాలకు పెద్ద పీట వేశారు. ఈ ఏడాదీ అదే జరిగింది.

5 కమిటీలతో.. ఎంపికతెలంగాణ ప్రభుత్వం ఆరంభించిన 'తెలంగాణ గద్దర్ ఫిలిమ్ అవార్డ్స్' గత సంవత్సరం విజయవంతంగా సాగింది. ఈ సారి కూడా చలనచిత్ర అభిమానుల్లో అధికశాతం హర్షించేలా 2025 సంవత్సరానికి గాను అవార్డులను ఎంపిక చేసి 'తెలంగాణ గద్దర్ ఫిలిమ్ అవార్డ్స్' కమిటీ ప్రత్యేకతను చాటుకుంది. మెయిన్ స్ట్రీమ్ అవార్డ్స్ అధ్యక్షునిగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ వ్యవహరించారు. షార్ట్ ఫిలిమ్స్, డాక్యుమెంటరీ విభాగానికి కనకమేడల విజయకృష్ణ చైర్మన్ కాగా, పుస్తకాలు- సమీక్షల పరిశీలనకు తనికెళ్ళ భరణి చైర్మన్ గా ఉన్నారు. ప్రత్యేక అవార్డుల కమిటీకి తమ్మారెడ్డి భరద్వాజ అధ్యక్షునిగా వ్యవహరించారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అవార్డుల ఫలితాలు అందించిన తర్వాత మీడియాకు వెల్లడించారు. ఎక్కువశాతం అవార్డులు చిన్న చిత్రాలనే వరించాయి. తెలంగాణ జీవితాన్ని, సంస్కృతుల్ని ప్రతిబింబించే సినిమాలకు అగ్ర తాంబూలం దక్కింది. రాజు వెడ్స్ రాంబాయి, దండోరా, ది ప్రీ వెడ్డింగ్ షో, కోర్ట్, లిటిల్ హార్ట్స్ చిత్రాలు ఎక్కువ అవార్డులు దక్కించుకున్నాయి. చిన్న చిత్రాల జోరు2025' అవార్డ్స్ లో ప్రథమ ఉత్తమ చిత్రంగా 'రాజు వెడ్స్ రాంబాయ్', ద్వితీయ ఉత్తమ చిత్రంగా 'దండోరా', తృతీయ ఉత్తమ చిత్రంగా 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' ఎన్నికయ్యారు. జాతీయ సమైక్యతను చాటే చిత్రంగా 'తండేల్' నిలచింది. ఉత్తమ పర్యావరణ చిత్రంగా 'ఈజీడబ్ల్యూఏ', బెస్ట్ డెబ్యూ ఫీచర్ ఫిలిమ్ గా 'లిటిల్ హార్ట్స్' గెలిచాయి. ఉత్తమ వినోదాత్మక చిత్రం కేటగిరీలో ఇచ్చే డాక్టర్ ఎమ్.ప్రభాకర్ రెడ్డి అవార్డును 'సంక్రాంతికి వస్తున్నాం' దక్కించుకుంది. బెస్ట్ స్పెషల్ ఎఫెక్ట్స్ ఫిలిమ్ గా 'మిరాయ్', బెస్ట్ చిల్డ్రన్స్ ఫిలిమ్ గా 'అనగనగా' నిలిచాయి.

**ఉత్తమ నటీనటులు... ఆ ఇద్దరు...**

రాజు వెడ్స్ రాంబాయ్' చిత్రం ద్వారా సాయిలు కంపాటి ఉత్తమ దర్శకునిగా ఎన్నికయ్యారు. ఉత్తమ నటునిగా 'తండేల్' కథానాయకుడు నాగచైతన్య, ఉత్తమ నటిగా 'ద గర్ల్ ఫ్రెండ్' నాయిక రష్మిక మందన్న ఎంపికయ్యారు. ఉత్తమ సహాయనటులు కేటగిరీలో 'దండోరా' నుండి శివాజీ, 'యుఫోరియా' ద్వారా భూమిక విజేతలుగా నిలిచారు. బెస్ట్ కమెడియన్ గా 'జిగ్రీస్'లో నటించిన కృష్ణతేజ రెడ్డి, బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ గా 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'లో నటించిన మాస్టర్ రోహన్ నిలిచారు.

**'ఛాంపియన్' తడాఖా...**

దండోరా' చిత్రానికి సంగీతం సమకూర్చిన మార్క్ కె.రాబిన్ ఉత్తమ సంగీత దర్శకునిగా నిలిచారు. ఉత్తమ గాయకునిగా 'రాజు వెడ్స్ రాంబాయ్' ద్వారా అనురాగ్ కులకర్ణి గెలవగా, ఉత్తమ గాయనిగా 'కన్నప్ప' నుండి సాహితీ చాగంటి గెలిచారు. 'కుబేర' చిత్రం ద్వారా నందకిషోర్ ఉత్తమ గీత రచయితగా ఎన్నికయ్యారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో అనిల్ రావిపూడి బెస్ట్ స్క్రీన్ ప్లే రైటర్ గా నిలవగా, 'యుఫోరియా'తో గుణశేఖర్ బెస్ట్ స్టోరీ రైటర్ గా గెలిచారు. 'మిరాయ్' చిత్రం ద్వారా కార్తిక్ ఘట్టమనేని బెస్ట్ సినిమాటోగ్రాఫర్ గా ఎన్నికయ్యారు. 'మిరాయ్'తోనే శ్రీకర్ ప్రసాద్ బెస్ట్ ఎడిటర్ గా నిలిచారు. బెస్ట్ ఆడియో గ్రాఫర్ గా 'కిష్కింధపురి'కి పనిచేసిన ఎమ్.ఆర్.రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. 'ఛాంపియన్' తో బెస్ట్ ఆర్ట్ డైరెక్టర్ గా తోట తరణి, బెస్ట్ కొరియోగ్రాఫర్ గా ఆట సందీప్, బెస్ట్ యాక్షన్ కొరియోగ్రాఫర్ గా పీటర్ హెయిన్స్, బెస్ట్ క్యాస్ట్యూమ్ డిజైనర్ గా చంద్రకాంత్, అజయ్ కుమార్ విజేతలుగా నిలిచారు. ఫీచర్ ఫిలిమ్స్ ద్వారా రోషన్ మేకా, చైతూ జొన్నలగడ్డ, అనంతిక, రాజ్ రాచకొండ స్పెషల్ జ్యూరీ అవార్డ్స్ కు ఎన్నికయ్యారు. బెస్ట్ డాక్యుమెంటరీ ఫిలిమ్స్ గా 'యూనిటీ', 'ద ఫస్ట్ యాక్షన్ హీరో పైడి జైరాజ్', 'మహామనీషి డాక్టర్ ఎ.యస్.రావ్' ఎంపికయ్యాయి. బెస్ట్ షార్ట్ ఫిలిమ్స్ విభాగంలో "వనజీవి రామయ్య, మౌనమే నీ భాష, సైబర్ స్లేవరీ" ఉత్తమ చిత్రాలుగా నిలిచాయి. చలనచిత్రాలకు సంబంధించిన ఉత్తమ పుస్తకంగా ప్రభు రాసిన 'శూన్యం నుండి శిఖరాగ్రాలకు' ఎన్నికయింది. బెస్ట్













